టికి పట్టుదలతో ఉండడం బాగాలేకున్నా మీ ఆదర్శం కోఅకై అన్నింటినీ వదలు కోవడం నాకు నచ్చింది. కుల మత సాంప్రదాయాల ఊబిలో కూరుకుపోయిన నాన్న గారికి మీరు నచ్చరని నాకు తెలుసు అందుకే సాహసించి ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. మీకభ్యంతరం లేకుంటే మా వాళ్ళనెదిరించైనా నేను మిమ్మల్ని పెళ్ళిచేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. మీకు నచ్చితే రిజిష్టర్ ఆఫీసులో పెళ్ళి ఏర్పట్లుచేసి నాకు తేదీని లేఖద్వారా మా మిత్ర్రురాలింటికి తెలియ పరచండి. మనిద్దరం నిరభ్యంతరంగా పెళ్ళిచేసుకో వచ్చు. మీ లేఖకై ఎదిరి చూడగలను.

మీ కాబోయే భార్య

రాజేశ్వరి.

రఘు సంతోషంతో కలం అందుకున్నడు ఆమె ధైర్యాన్ని అభినందిస్తూ.

(రచ్చబండ జాతీయవార పత్రిక అక్టోబర్ 83 సంచికలలో ముద్రితం)

# 5. తల్లి బుణం

రామయ్య తీవ్రంగా ఆలోంచిస్తున్నాడు. మనసుకళ ఫెళ కాగుతుంది. తనలో తానే ఏడుస్తున్నాడు. భరింపరాని దుఃఖ భారంతో మదన పడుతున్నాడు. ఒక దిక్కు కనిపెం చిన తల్లి, మరోదిక్కు దిక్కుమాలిన ఆర్థిక ఇబ్బందులు

ఈ రెంటి మధ్య ఏం చేయ్యాలో ఎంత తల బ్రద్దలు కొట్టు కున్నా తోచడం లేదు. "అవ్వ కొరకు పంచాయతా? కన్ని పెంచిన అవ్వకొరకు పంచాయతా? రగుతాన్ని పాలుచేసి మా మంచి కొరకై ఉన్నదంతా ధారపోసిన అవ్వకోసం, అవ్వను సాధుటానికి పంచాయతా? కళ్ళల్ల వత్తు లేసుకొని మా కోసం ఎదురు చూసిన అవ్వకోసం పంచాయతా? కాని ఇది తప్పేటట్టు లేదు. తమ్ములకెంత జెప్పినా ఇంట లేరు. ఆళ్ళనెంత సముదాయించినా ఎప్పటిచివ్వ ఏనుగులకీ అన్నట్లైంది. అవ్వగురించి నలుగురిట్ల పడవద్దని చెప్పిన నల్ల మొక మైదని సిలుకకు సెప్పినట్టు సెప్పిన. సెప్పినప్పు డింటరు. అటెనుక గంతే.

"అవ్వను నాదగ్గర్నే ఉంచుకున్న. పోయిన పంచాయతిల ఆళ్ళు దానికి నెలకు సెరికొంత ఇయ్యాలన్ని పెద్ద మనుషులు సెప్పింద్రు. కాని ఆళ్ళు దాన్ని పాటించిద్రా? పాపం ఆళ్ళు మాత్తురమేంజేత్తరు? గంపెడు పొల్లగండ్ల తోని రోజుకో గండమోలె బతుకు గడుపుతుండ్రు ఆళ్ళ సంసారాన్నాళ్ళు ఈదుకునుడే కట్టంగ ఉండె ఇగ ముసల్దా న్ని ఎట్ల సాత్తారు? నేనొక్కన్నే అవ్వను సాత్తనంటే నానా బతుకు మాత్తురం ఏం మంచిగుంది? తెల్లందనుక, పొద్దం దనుక ఇంటోళ్ళమంత రెక్కలు ముక్కలు సేసుకొని కట్ట పడ్డా కడుపులు నిండుత లేక పాయె. చిన్న పిల్లగండ్లు తెమ్మన్న సిన్న సిన్న వస్తువులు తెచ్చుటానికి గూడ పైస

లుంటు లేక పాయె. నేనే కట్టాలలో ఉండి ఒక్కన్నే అవ్వను సాదగలనా? ఇది నా నుంచి కాదు. సాతగాని ముసల్దాని కోసం ఎప్పటికొగలు దాన్ని సూసుకుంట ఇంట్ల ఉండాలె. ఐదారేండ్ల పిల్లలప్పట్నుంచి కూలి పని సేత్తున్న తనసోంటి కుటుంబంల ముసల్దానికోసం కయికిలి ఇడిసి పెట్టుకుని ఎవ్వలుంటరు? అందుకోసం పంచాయితి తప్పేటట్టు లేదు. అవ్వకోసం మల్ల అన్నదమ్ముల మధ్య పంచాయితి తప్పె ట్టట్టు లేదు." అని అలోచించుకుంటూ పంచాయతీ ఆఫీసు దిక్కు నడకసాగించాడు రామయ్య. అతని మెదట్లో ఎన్నో ఆలోచనలు.

"నాస్థితి ఇంత ఈనంగ ఎందు కయ్యింది? ఒకప్పుడు నేను మధ్యతరగతోణ్ణి ఇంత భూమి, సంత ఎవుసముండేది. కాని మెల్ల మెల్లగ నేను దిగజారుడు మొదలైంది. ఎంత్కపంట పండిచ్చినా కొనబోతె కొరివి, అమ్మబోతె అడివోలె అయ్యింది. ఎవుసపు పనిముట్లు ఖరీదు, ఎరువు, మందుల ధర లు లెక్కలేకుంట పెరిగినయి. కాని నేనమ్మేటప్పుడు దినుసు కు ధర ఉండేదికాదు. తదేదినుసు సావుకార్ల సేతులల్ల పడ్డంక మల్ల ధరలు పెరిగేవి. పల్లి కాయకు ధరుండది. దాన్ని లేచి తీసినన్నూనెకు మండిపోయేంత పిరమయిన ధర. ఈ ధరల తికమకలో కరువు కాటకాలతోనే బాధలు పడి నాకు అప్పు జేసుడు తప్పలేదు. అప్పులకు వడ్డీలకు వడ్డీలు కట్టటానికే పంటంత పోతుంది. మళ్ళీ అప్పులు. ఇట్ల బాకీలకువాటిమిత్తి

లకు నాకున్న భూమి అమ్ముడు పోయింది. నేను పేదరైతుగ ఉన్నటుకు వ్యవసాయ కూలీగా మారిపోయ్యాను. నాతమ్ముల బత్కులు గూడ గిట్లనే పాడయి పోయినయి. నేను మంచి గున్నపుడు ఎంత మందిని భరించిన. ఎంత మంది సుట్టాల చ్చినా ఎవ్వలచ్చినా సంతోషంగ భరించ లేద? కాని ఇప్పుడు సంత అవ్వనే సాద లేని స్థితికి వచ్చిన. అవ్వను గూర్చి నలు గురి నోట్ల ల్ల పడుడంటె అవమానమె. కాని తప్పదు." అని ఆలోచించుకుంటూ రుమాల్తో కంటినీరును తుడుచుకుంట్లూ పంచాయతీ ఆఫీసు చేరుకున్నాడు రామయ్య. అప్పటికే తమ్ములిద్దరూ అక్కడకు వచ్చారు.

'అవ్వను మనిషికి కొన్ని రోజులుంచుకోవాలె. సరె పెద్దగురున్న కాడ న్యాయమున్నదంటరు. పెద్ద మనుషులు సెప్పినట్టు ఇసాలె అని నిర్ణయించుకున్నాడు. తమ్ముల పరీక్ష్యత నిలుమున్నాడు.

పంచాయితీ ఆఫీసు గద్దె మీద ఆ గ్రామ పెద్దలు సర్పంచ్, పోలీసు పటేలు, పట్వారి సుఖాసీనులై కూర్చు న్నారు. మిగతా పెద్దమనుషులు తమ తమ హోదాలను బట్టి కొందరు గద్దెమీద కొందరు కింద కూర్చున్నారు. పట్వారి పకిల్మించిండు.

"ఏమిర రామ. ఏ సంగతిర? గా ఒక ముసల్దాన్ని సాదుకూనికి గిన్ని పంచాయతులార. బుక్కెడంత కూడు పెడితే పడుంటది గాదుర" అన్నాడు.

రామయ్య ముందు కొచ్చాడు. పట్వారి నుద్దేశించి "ఏం జెయ్యాలె పంతులు. ఆనాడు పంచాయతిల సెప్పింద్రు గద. ముసల్దాన్ని నా దగ్గర్నే ఉంచుకోవన్నని. తమ్ములిద్దరు నెలకు సెరికుంచెడు బియ్యం, ఐదురూపాయలు ఇయ్యాలన్నని. ఆళ్ళ నడుగుంద్రి. ఎవ్వాలన్నదుబ్బన్న ఇచ్చిండేమో. ఎంత దిగినా ఉలుకక పోయిరి. పలుకక పోయిరి. ఇగనేనేం సెయ్యాన్నో సెప్పుంద్రి" అన్నాడు.

సర్పంచ్ అంకయ్య, బీరయ్యల దిక్కు చూసాడు. "మీ అన్న చెప్పింది నిజమే నార? అన్నాడు.

అంకయ్య, బీరయ్యలు తలలు వంచుతున్నారు. వాళ్ళ ముఖాల్లో తప్పు చేస్తున్నామన్న బాధ స్పష్టంగా ద్యోతక మవుతుంది. కాని అంత కంటె ఏంచేయ్యలేని నిస్సహాయత.

అంకయ్య మెల్లగా తలపైకెత్తి "ఏం జెయ్యాలెబాంచను. పొద్దుగాల లేసిన్నుంచి, నాత్రి దాక కట్టంసేసినా మాకే నిండుత లేక పాయె. గంపెడంత మంది పోరగాండ్లాయె. ఇగగా ముసల్దాన్నెట్ల సాదాలె? అన్నాడు బాధగానే. "గవ్వేం మాటల్రా గాడిదికె. గాముసల్ది బరువైనాదిర. ఇశ్వాసం లేని ముండ కొడుకులు. నువ్వేమంటవుర బీరిగ?" అన్నాడు. పోలీసు పటేలు.

'కాదు పటేల మాకవ్వంటె పేమ లేకనా? ఎల్లక బాంచెను. నా పెండ్లామెప్పటికి రోగాలతోనె సచ్చె. దాని మందులకె గావన్నాయె మస్తుగ పైసలు. మల్ల గాముసల్దాని

కేంబెట్టాలె? యింట్ల తీసుకచ్చుకొని ఎట్లనో ఉంచుకుందా మంటె అది స్తాతగాని ముసల్దాయె. దాంతోని ఎప్పటికోగలు ఉండన్నాయె. సిన్నపోరగాండ్ల కాన్నుంచి కయికిలి సేయంది ఎల్లకపాయె. రెక్కాడంది డొక్కాడకపాయె. ఇగ నన్నేం సెయ్యమంటురో సెప్పుండి?" అన్నాడు బీరయ్య.

'గట్లెక్కన్నన్న ఉంటాదిర. కన్నతల్లిని స్తాదుడు కట్టమైతన్నాదిర. పురుగులపడి సత్తరు గాడుదుల్లార' అన్నాడొక పెద్దమనిషి.

ఎవరూ మాట్లాడలేదు. అంకయ్య, బీరయ్య తలలు వంచుకున్నారు. "మాట్లాడరేమిరా ఇప్పుడేం సెయ్యమంటురో సెప్పుండిరి" అన్నాడు పోలీసు పటేలు.

'మీ కెట్లతోత్తె గట్లనే సెయ్యుండిరి' బీరయ్య అంకయ్యలు ఒకేసారి అన్నారు.

"అరే రామ- ఇప్పట్నుంచి అళ్ళు నెలకు చెరో కుంచెడు బియ్యం అయిదురూపాయలిత్తరు. యాడాదికో చీరెరయికె పెడతరు. ముసల్దాన్ని సీదగ్గరే ఉంచుకో" అన్నాడు సర్పంచ్.

'వద్దు దొర నీ బాంచెను. గివ్వన్ని ఉత్తుత్త మాటలే. ఇప్పుడు మీముంగట ఇత్త మంటురు ఆ కెనుక ఎవ్వలియ్యరు నేనే ఆ పైసలు, బియ్యమిత్త- అళ్ళింట్లోనే ఎవ్వలింట్లనన్న ఉంచుండ్రి' అన్నాడు రామయ్య.

"మీ అన్న మాట లిన్నారరి బీర అంక- మీదాంట్లో ఎవ్వలన్న ఉంచుకుంటుర ముసల్దాన్ని?" అన్నాడో పెద్దమనిషి.

ముసల్దాన్నుంచుకుంటె ఎప్పటికో మనిషుండాలె. చిన్నపిల్లగాండ్ల నెంబడేసుకపోయి కలువపోయినా రెండు రూపాయల కయికిలత్తదని ఆలోచించారు వాళ్లు.

'అద్దు పటేల బాంచెను. ఇన్రోజు లెట్లున్నదో గట్లనే ఉండాలె' అన్నాడు బీరయ్య. అంకయ్యకూడా దాన్నే సమ ర్థించాడు. 'నేనొక్కన్నే ఎందుకుంచుకోవాలె ముసల్దాన్ని? నాకేమన్న ఎక్కో పంచిచ్చింద- నా కెరుకలే' దన్నాడు రామయ్య.

పెద్దమనుషులంతా తమలోతాము ఆలోచించుకున్నారు. ఒకళ్ళతో ఒకరు మాట్లాడుకున్నారు. సర్పంచ్ వాళ్ళ నుద్దే శించి- 'సరే మీదాంట్ల మీరెందుకు కొట్లాడుతరు? నేనొ క్కటి చెప్పుతన్న వినుండ్రి. ఎవ్వలెవ్వలకు ఇచ్చేదిలేదు. ముసల్దాన్ని నెలకొకలింట్ల ఉంచుకోండ్రి. అమాసనుంచి మల్ల అమాసవరకు లెక్క. ఒకొక్కక్కలు యాడాదికో చీరె రయిక పెట్టుంది?' అన్నాడు.

ఈ తీర్పువిన్న రామయ్య చాలా విచారించాడు. ఇది తాను అనుకున్నదే అయినా ఇతరుల నోటినుంచి వచ్చేవరకు బాధాకరమయ్యింది. అవ్వను పంచుకునుడా? కన్నతల్లిని పంచుకునుడా? అని మదనపడ్డాడు. ఐనా చేసేదేంలేదు కాబట్టి ఆ తీర్పుకే తలవంచాల్సి వచ్చింది. 'సరే బాంచెను- గట్లనే కానియ్యుండ్రి' అన్నారు ముగ్గురన్నదమ్ములు.

'రేపేకద అమావాస్య. మొద లెవ్వలుంచుకుంటారో

చెప్పంద్రి' అన్నాడు పట్వారి.

'ఇనోత్రిజులనుంచి నాదగ్గర్నే ఉన్నదిగద. ఇగ తమ్ముల ఇండ్లల్లనుంచే మొదలుగావాలె' అన్నాడు రామయ్య.

'సరే- అంకయ్య నువ్వంచుకోర మొదలు' అన్నాడో పెద్దమనిషి.

'గట్లెట్లుంటది మరి? నడిపోన్ని- నాయింట్ల మొదలెట్లుంటది? ఒక లెక్కుండద్ద. సిన్నోనింట్లనుంచో, పెద్దోనింట్లనుంచో మొదలుగావాలె' అన్నాడు అంకయ్య.

'ఏమిర బీర! మీ అన్నల మాటలిన్నవుగదర. రేపు ముసల్దాన్ని తెచ్చుకోని ఉంచుకో' అన్నాడు పోలీసుపటేల్.

'గివ్వేం మాటలుంద్రి- మొదటు పెద్దోన్తోని మొదలయ్యేద్దిగని సిన్నోనితో నెట్లయితది?' అన్నాడు బీరయ్య.

'మొదట్నుంచి నాదగ్గర్నే ఉండవట్టె. ఇగ గిప్పుడు గూడ నేనే ఉంచుకోవన్న. గీ మాటకు నేనిన' అన్నాడు రామయ్య.

అది పల్లి చేండ్లు పీకే సీజన్. నెలరోజులవరకు పనులు దొరుకుతాయి. పల్లి పీకబోతే, తెంపబోతే మంచి కూలిగిడుతుంది. ఇంటిల్లిపాది పిల్లలు, పెద్దలంతా కూలికి పోతారు. ముసల్దాన్నుంచుకుంటే మంచి కూలీసీజన్‌లో ఒక్కరి కూలి నష్టమవుతుంది. దాన్ని వదులుకోవడాని కెవరికీ మనస్సొప్పడంలేదు. అందుకోరకై ఎవరికివారే ఆ నెలను వేరొకరి మీదికి తొయ్యాలని ప్రయత్నిస్తున్నారు. వాళ్ళకు తల్లిపై

ప్రేమలేదా? లేక అన్నదమ్ములపై పరస్పరం అనురాగం లేదా? ఒకరిపై ఒకరికి ఎంత ప్రేమున్నా వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు- దీనమైన బ్రతుకులు, అవసరాలే వాళ్ళతో అలాంటి మాట లనిపించాయి.

పెద్దమనుషులు సందిగ్ధంలో పడ్డారు. చివరకో పెద్ద మనిషి అన్నాడు.

'కాలుకుపెడితె మెడకు- మెడకుపెడితె కాలుకు పెట్ట వడ్తిరి. గిట్లయితే పంచాయితెట్ల తెగుతది? నేనొక్కమాట సెప్పుత ఇనుండ్రి. ముగ్గురి పేర్లు రాసి లాట్రి తీస్తాం. ఎవ్వల పేరత్తె అల్లు ముసల్దాన్ని తీసుకపోవాలె. నసీవ ఎట్లుంటట్ల యితది. దీనికి మీరందరొప్పుకోవాలె-'

ఆ నిర్ణయాని కందరూ అంగీకరించారు. చివరకు లాటరీ తీసారు. ముసల్ది నడిపోనివంతుకొచ్చింది. గుణు క్కుంటనే ఒప్పుకున్నాడు అంకయ్య. నడిపోనింట్ల మొదలు తరువాత చిన్నోనింట్ల, అటుతరువాత పెద్దోనింట్ల. ఈ వరు సలో తల్లినుంచుకోవడానికి నిర్ణయం జరిగింది.

కాని ఆ అవ్వను మూడిండ్లు తింపే అవసరం పడలేదు. పంచాయితీ పూర్తి చేసుకొని ఇంటికెళ్ళేవరకు ముసలవ్వ చనిపోయింది. అంతా ఘొల్లుమన్నారు. రామయ్యకు దుంఖ మసలే ఆగలేదు. భోరుభోరున హృదయవిదారకంగా ఏడ్చాడు. అవ్వ తనతో ఒకసారన్న మాటలు జ్ఞప్తికొచ్చి మరీ దుఃఖించాడు.

—కాలువ మల్లయ్య

"బిడ్డా రామన్న, కోడి పులుసు తినన్నని బుద్ధిపుడు తుందిర. ఒక కోన్ని కోసిపెట్టర బాంచెను" అంది.

అవ్వ కోర్కె తీర్చాలన్న ఆరాటం- కాని తీర్చలేని నిస్సహాయత. స్వంతపు కోళ్లున్నాయి. అంతులోనుంచి ఒకటి కోయవచ్చు. కాని ఒక కోన్నమ్ముకుంటే దాదాపు 15-16 రూపాయలొస్తాయి. వాటితో పిల్లవాండ్లకు రెంతు అంగిలు కుట్టించవచ్చు. ఒక్కపూటకు తినకుంటేంది" అను కొన్నాడు. "ససే ముసల్దాన- కూడులేక మేం సత్తంటే నీకు కోడికూర గావన్నాయె" అని కసురుకున్నాడు.

"అవ్వా! నీ కోరికె తీర్చలేదే" అని కుమిలి కుమిలి ఏడ్చాడు. ముసలవ్వ అడిగి అడిగి విరమించుకొన్నది.

ఒకనాడు రామయ్య, అంకయ్య, బీరయ్య అందరు న్నపుడు వాళ్ళతో దీనంగా అంది-

"కొడుకుల్లార! సచ్చే ముసల్దాని కుతి తీర్సకపోతిరి. బతికినన్ని రోజులు నా కుతి తీరది. అఖరుకు సచ్చినంకనన్న నా మాట నిలబెట్టుంఁడి. గప్పుడన్న నా కుతి తీరుతది. గిది మాత్తురం మరువకుంఁడి బిడ్డ" అన్నది.

ఆ మాటలు జ్ఞాపకానికొచ్చి మరింత దుఃఖించాడు రామయ్య. 'అవ్వా నీ కోరిక తీరుత్తనే' అని మనసులోనే నిర్ణయించుకొన్నాడు.

శవదహన కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి. రామయ్యకు మనసు మనసులోలేదు. పదకొండవనాటివరకెలా

గైనా ఒక గౌరెళ్ళి పొట్టేలును సంపాదించాలి. తల్లి చివరి కోర్కెనైనా తీర్చాలి. తల్లి ఋణం ఇలాగైనా తీర్చుకోవాలి. తీరని కోర్కెలతో మరణిస్తే దయ్యాలుగా మారుతారంటారు. తల్లినలా కానివ్వకూడదు అనుకున్నాడు. కాని గొర్రెపొట్టేలు నెలా సంపాదించాలి? దాన్ని కొనాలంటే రెండువందల పైన్నే ఉంటుంది. తమ్ముల నడిగి లాభంలేదు. వాళ్ళ స్థితి తనకంటే ధ్వాన్నంగావుంది. తానొక్కడే ఎలాగైనా సంపాదించాలి అని నిర్ణయించుకున్నాడు.

దొంగతనం చేసైనా సరే తల్లి కోర్కె తీర్చాలనుకున్నాడు. కాని అది అతనికి సమ్మతించలేదు. ఇన్ని రోజులు మర్యాదగా బ్రతికిన తాను దొంగతనం చేయలేడు. బాగా ఆలోచించి ఎటూ తేల్చుకోలేని స్థితిలో తల్లి చనిపోయిన ఐదవరోజున పట్నంపోయాడు రామయ్య. దినాలనాటికికూడ తిరిగిరాలేదు. ఊళ్ళో అంతా ఆందోళన చెందుతున్నారు. రామయ్య కేమయ్యిందో ఎవ్వరికీ అర్థంకాలేదు. భార్యతో మాత్రం మాతడు దినాలనాటికి తిరిగొస్తానని చెప్పాడు. భార్య కూడా ఆందోళన చెందుతుంది. కర్మ గురించి ఏర్పాట్లు జరుగుతున్నవి. బంధువులొచ్చారు. పెద్దకొడుకులేందే కర్మ నెలా చేయడమని తర్జన భర్జన చేస్తున్నారు. ఇంతలో కర్మనాటి ఉదయం పదిగంటుల బస్సులో పెద్ద గొర్రెపొట్టేలుతో ఇంటి దారి పట్టాడు రామయ్య. భార్య, దినాలకొచ్చిన మనుషులంతా ఇన్నిరోజు లెటుపోయాడని నానా విధాలుగా ప్రశ్నింప

సాగారు. రామయ్య వాళ్ళందరి నుద్దేశించి మాట్లాడసాగాడు.

"ఎందుకు మీరంత నాగురించి గుబులు పడుతంద్రు- నాకేంగాలే. అవ్వ బతికున్నప్పుడు అది కొయ్యిమన్న కోన్న న్న కొయ్యలేదు. అఖరి కది తను సచ్చిపోయినంక దినా ల్నాడు గొర్రెను కొయ్యమన్నది. బతికినప్పుడు ఎట్లయిన అవ్వకోర్కె తీరలేదు. దాని అఖరి కోరికనన్న తీరువాలెనను కున్న- కని గొర్రె నెక్కన్నుంచి తేవాలె? దానికిన్నూరూరీ పాయలన్నా ఐతయి. ఇన్నూర్రూపాయలేదున్నయి నాదగ్గెర బాగ ఆలోసించిన. పట్నంబోయిన, దావకాన్ల డాకుటరును కలిసిన. నా రగుతం తీసుకొని ఇన్నూరూరీపాయ లిమన్న. కాని నన్ను సూసిన డాకుటరు నీదగ్గర రగుతమెక్కతున్నదని ఇత్తవన్నడు. ఉన్నకాడికి తీసుకొమ్మన్న. నీకే ఇంక రగుతం గావాలె- తీసుకోనన్నడు. నేనెట్లయిన గొర్రెకు పైసలు సంపా యిచ్చన్నని పట్టుపట్టిన. నా కన్ను తీసుకొని పైసలియ్యమన్న డాక్టరొప్పుకోలే. ఎట్లనన్న పైసలు సంపాయించాలనుకున్న. రాత్రి పగలు అస్నితీర్ల పనులుచేసిన. యాభై గూడగాలె. కష్ట పడి సంపాయించుడు కానిపననుకున్న. కిందిమీద సూల్లే. ఎందరు ఎంతమందిని ముంచి బతుకుతలేరు? ఉన్నోల్లందరు కట్టపడి సెమటోడ్చి పెద్దపెద్ద బంగులాలు కట్టిండ్రా? ఎంత. మంది నాఅసోంటోల్ల కట్టంతో అల్లు గంత బలిసిండ్రను కున్న. ఒకరోజు కోమటాయిన ఇంట్ల పనిసేత్తన్న. ఆయినె బిడ్డ ఐదేండ్ల పిల్ల మీదున్న గొలుసు సూసిన. ఇదేం కట్ట

పడి సంపాయించింది కాదని ఆలోసించిన. ఎవ్వరు సూసి గొలుసు తప్పదీసిన. ఇది పున్నెమో పాపమో కలే- ఆటు తర్వాత ఏమయిన మంచిదే అని గొలుసమ్ము పొట్టేలును కొనుక్కచ్చిన. మిగతా పైసలు కొ తెలువకుంట ఆళ్ళింట్లనే పారేసచ్చిన. నేం చేసింది ఒప్పో సెప్పండ్రి అన్నాడు రామయ్య.

అతని మాటలు విన్న జనమంతా భారంగా నిట్టూర్చారు.

(చిత్రిక నవంబర్ 83 సంచికలు)

# 6. స్వాతంత్ర్యం వచ్చింది

స్వాతంత్ర్య దినపు అలంకారాలతో పట్టణమంతా మానంగావుంది. రంగురంగుల పూలతో ప్రతి ఆఫీసు, పాఠశాల అలంకరింపబడి కనుల పండుగగా వుంది. త్యోద్యోగులు స్వాతంత్ర్య దిన వేడుకల హడావిడిలో నకలై యున్నారు. నాయకమన్యుల ఉపన్యాసాలు శంగా సాగుచున్నవి. మాయమర్మ మెరుగని పిల్లలు లలో ఉత్సాహంగా పాల్గొంటూ కేరింతలు కొ కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాట్లలో కొందరు హడావిడి తున్నారు. రకరకాలయిన కార్యక్రమాలతో పట్టణమం గజిబిజిగా వుంది.

ఇవన్నీ తనకేమి పట్టనట్లుగ వృద్ధుడు మాసిన